తేనేటి విందులో ఎమ్మెల్యే పల్లా

బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 26 : ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామ శివారులో టోల్‌గేట్ సమీపంలో లేపాక్షి రెస్టారెంట్‌లో గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ డ్డి తేనేటి విందును స్వీకరించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ డ్డి కుటుంబ సభ్యులతో తిరుపతి దైవదర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో లేపాక్షి రెస్టారెంట్ ఓనర్ బాస్కర్‌రెడ్డి, శేషిరెడ్డి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అలంపూర్ రాజకీయాలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల గురించి అడిగి తెలుసుకున్నారు. కొంత మంది అభిమానులు ఎమ్మెల్యేతో కలిసి సెల్ఫీలు దిగారు.

మాజీ ఎంపీ మందకు పరామర్శ

మందను పరామర్శించేందుకు వెళ్లిన గువ్వల, పల్లయ్య

అయిజ, డిసెంబర్ 26 : నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్యంపై ఆయన తనయుడు అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి మంద శ్రీనాథ్‌ను అడిగి తెలుసుకున్నట్లు బీఆర్ఎస్‌వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందు తున్న మాజీ ఎంపీ మంద జగన్నాథంను పరామర్శించి, ఆయన ఆరోగ్య విషయమై తెలుసుకున్నట్లు పల్లయ్య పేర్కొన్నారు. మాజీ ఎంపీ ఆరోగ్యంతో బయటప డాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మత్తాలి, పట్టణ మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, నాయకులు మాధవ్, రాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



కిట్లు పంపిణీ చేస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

- రాష్ట్ర పణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

పెబ్బేరు, డిసెంబర్ 26 : క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శరీర ధృడత్వం ఏర్పడుతుందని రాష్ట్ర ప్రణా ళికా సంఘం ఉపా ధ్యక్షుడు చిన్నా డ్డి అన్నారు. గురువారం పెబ్బేరు జూరాల క్యాంప్‌లోని క్రీడా మైదానంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడారంగంలోనూ రాణిం చాలని సూచించారు. కేఎ ఆర్ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకుడు కృష్ణకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరి గిన కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, సింగిల్ విండో అధ్యక్షుడు కోదండరా మిరెడ్డి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్య, నాయకులు వెంకట్రా ములు, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

బలిజపల్లిలో కొనసాగుతున్న దీక్ష

పెద్దమందడి, డిసెంబర్ 26 : మండలంలోని బలిజపల్లి గ్రామాన్ని జంగమా యిపల్లి గ్రామ పంచాయ తీలో విలీనం చేయ్యొద్దంటూ గ్రామస్తులు చేపడుతున్న నిరసన దీక్ష గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఏర్పడిన తర్వాతనే బలిజపల్లి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. గత ప్రభుత్వం గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిందని, ఇప్పుడు బలిజపల్లి గ్రామాన్ని జంగమాయిపల్లి గ్రామంలో విలీనం చేస్తే అభివృద్ధి కుంటుప డుతుందన్నారు. అంతేకాక విలీనం చేస్తే ఘర్షణలు అవుతాయని, ప్రశాంత వాతావరణంలో ఉన్న జంట గ్రామాలను వేర్వేరు గ్రామ పంచాయతీలుగానే కొనసా గించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, మహి ళు, యువకులు పాల్గొన్నారు.

అలంపూర్ చేరిన టిబెటిన్ల బైక్ ర్యాలీ

పుల్లూరు టోల్‌గేట్‌కు చేరిన టిబెటిన్ల బైక్ ర్యాలీ

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 26 : టిబెట్‌లో చైనా సాంస్కృతిక మార ణహోమానికి వ్యతిరేకంగా టిబెటన్ యూత్ కాంగ్ ఆల్ ఇండియా మోటర్ బైక్ ర్యాలీ ప్రారంభించింది. ఇందులో భాగంగా గురువారం హైదరా బాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రం కర్నూల్ వైపునకు వెళ్తుండగా ఉండవల్లి మండలం పుల్లూరు టోలోగేట్ వద్ద బైక్ ర్యాలీలో వెళ్ల తుండగా యూ త్ కాంగ్ ఆల్ ఇండియా అధ్యక్షుడు డోం డప్ మాట్లాడుతూ టిబెట్‌లో చైనా చేసిన దురాగతాలను బహిర్గతం చేయడం లక్ష్యంగా పెట్టుకొని భారతదేశం అంతటా బైక్ ర్యాలీతో ప్రయా ణించి అవగా హన కల్పిస్తున్నామని చెప్పారు. నవంబర్ 22న అరు ణాచ్‌ప్ర దేశ్‌లోని బంలాపాస్ నుంచి ర్యాలీ ప్రారం భమైందన్నారు. కార్యక్రమంలో త్రెరింగ్ చోం ఫెల్, లోబ్సాంగ్ పాల్గొన్నారు.

ధరూర్‌లో లోపించిన పారిశుధ్యం

ధరూర్‌లో రోడ్డుపైనే పారుతున్న మురుగునీరు

ధరూరు, డిసెంబర్ 26 : గ్రామాల్లో ప్రజాప్ర తినిధులు లేకపోవడం తోపాటు ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సమీపంలోనే మురుగు నీంతా రోడ్లపై ప్రవ హిస్తున్నా పట్టిం చకొనే నాథుడే కరువ య్యారు. ప్రజలు సైతం ఇష్టారీతిన ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరును రోడ్లపైకే వది లేస్తుండడంతో గ్రామం మొత్తం అపరి శుభ్రంగా మారింది. అధికారులు స్పందించి పారి శుధ్య చర్యలు చేప ట్టాల్సిన అవసరం ఉంది.

చలి కాలం.. వ్యాధుల భయం..

- సరిహద్దులో అందని వైద్యం.. కర్నూల్‌కు పరుగులు
- ఉదయం, రాత్రి చల్లటి గాలులతో ప్రజల అవస్థలు
- 9 గంటలైన తొలగని పొగమంచు
- ఇంటి నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్న జనం

అలంపూర్ చౌరస్తాలో ప్రారంభానికి నోచుకొని వంద పడకాల దవాఖాన

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 26 : శీతాకాలం వచ్చిందంటే చాలు వాధ్యుల ముప్పు పొంచి ఉంటుంది. ఉష్ణోగ్రతల మార్పులు, చలి తీవ్రత కార ణంగా ఎక్కువ మంది అనారోగ్యం బారిన పడుతుంటారు. వాతావర ణంలో మార్పులు రావడం చలి తీవ్రత ఎక్కువ ఉంటే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తు తాయి. ఊపిరి తిత్తుల్లో సమస్యలు తలెత్తి న్యూమోనియా వ్యాపించే అవకాశం ఉంటుంది. ఈ సీజన్‌లో జలుబు, దగ్గు, ఆస్తమా, ఊపిరితిత్తుల్లో ఇన్‌పెక్షన్, గుండె సంబంధ సమస్యలు, కీళ్ల నొప్పులు, శరీరంలో అన్ని అవయవాలకు రక్త ప్రసరణ తగ్గడం వంటి అనా రోగ్య సమస్యలు తల్లె త్తుతాయి. దీని కితోడు చిన్న పిల్లులు, వృద్ధులు చలివల్ల తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఎక్కువ. జోగు ళాంబ గద్వాల్ జిలా ల్లో దవా ఖానలో ఇప్పటికే జ్వరం, శ్వాసకోశ వ్యాధుల బాధితులు పెరుగు తున్నారు. సరిహద్దులో వైద్యం అందక ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాకు పరుగులు పెడుతున్న దుస్థితి నెల కొంది.

పెరుగుతున్న రోగాలు..

జోగు ళాంబ గద్వాల జిల్లాలో 13 మండ లాల్లో 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గద్వాల్, అలంపూర్‌లో పెద్ద దవా ఖానల్లో దినదినం రోగుల సంఖ్య పెరుగు తున్నది. ప్రతిరోజూ సాధారణ రోగుల కంటే చలి కాలం సీజన్‌లో రోగుల సంఖ్య పెరి గింది. ప్రతిరోజు ఒక్కొక్క ప్రాథమిక కేంద్రాల్లో 100 నుంచి 150మధ్య ఉన్న ఓపీ ఈ వారం రోజులోనే 300 నుంచి 400దాకా రోగుల ఓపీ పెరి గింది. దీనిలో ఎక్కువ శాతం ఆస్తమా, జలుబు, జ్వరం వంటి రోగాలే ఎక్కువగా నమోద య్యాయి. గ్రామాల్లో చలి తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు ఉదయం 9 గంటలైనా బయటకు రావడానికి జంకు తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు జలుబు, జ్వరాలతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందక ఆర్ఎంపీ వైద్యులతోనే చాలీచాలని వైద్యం చేయిం చుకునే పరిస్థితి నెల కొంది.

సరిహద్దులో అందని వైద్యం..

తెలంగాణ రాష్ట్రానికి సరి హద్దు అయిన అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలానికి వైద్యం దైవాధినంగా మారింది. మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో ప్రజలు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ చిన్న రోగం వచ్చినా పొరుగు రాష్ట్రంలో వైద్య సేవలు చేయిం చుకునే దుస్థితి దాపురించింది. అదే అదనుగా చేసుకున్న కర్నూల్ కార్పొరేట్ దవా ఖానలు తెలంగాణ నుంచి వచ్చిన రోగులకు అవసరం లేని వివిధ రకాల పరీక్షలు చేయిస్తూ వారిని భయభ్రాం తులను గురి చేస్తూ నిలువుదోపిడీ చేస్తున్నారు. చిన్న జబ్బు వచ్చినా కర్నూ లు వెళ్లితే రూ.10 నుంచి 15వేల వరకు రోగులు జేబులు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి ఉన్నది.

కలగానే వంద పడకాల దవాఖాన

రాష్ట్రానికి సరిహద్దు అయిన అలంపూర్ నియోజకవర్గ ప్రజలు వైద్యం కోసం నిత్యం కర్నూల్‌కు వెళ్లి వైద్యం చేయించుకుం టున్నారని సరి హద్దులో ఉన్న ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వంలో కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూ.21 కోట్లు ఖర్చు పెట్టి గత సంవత్సరంలో అలంపూర్ చౌరస్తాలో 100 పడకల దవాఖానను నిర్మించారు. కానీ ప్రభుత్వం మారడంతో వంద పడకల దవాఖాన అందుబా టులోకి రాకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు వైద్య సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారు.

మధ్యాహ్నం అయితే కనిపించని సిబ్బంది

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది, ల్యాబ్ టేక్నిషియన్లు మధ్యాహ్నం అయితే చాలు ఎవరూ కని పించడం లేదు. ఒక్క నర్సులు తప్పా ఎవరూ అందు బాటులో ఉండడం లేదు. అలంపూర్ నియోజకవర్గానికి ప్రధానంగా 44వ జాతీయ రహదారి ఉంది. నిత్యం ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమా దాలు సంభవిస్తూనే ఉంటాయి. అయితే సరైన సమయాల్లో వైద్యులు లేక పోవడంతో సిబ్బంది చికిత్సలు చేయలేక కర్నూల్ దవా ఖానలకు పంపుతున్న దాఖా లాలు చాలానే ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా చాలా వరకు సిబ్బంది కొరత ఉండడంతో రోగులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- చిన్న పిల్లలు వృద్ధులు ఉన్ని దుస్తు వులు ధరించేలా చూడాలి.
- చల్లటి వాతావరణంలో పిల్లలు వృద్ధులు తిరగకుండా చూసు కోవాలి.
- చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి, ప్రజలు మాస్కులు ధరిస్తే మేలు.
- రోగ నిరో ధక శక్తి పెంపునకు వ్యాయామం నడక తప్పనిసరి, గోరు చెచ్చని నీటిని తాగాలి.
- ఆవిరి పడుతూ శ్వాస నాళాలను శుభ్రం చేసు కోవాలి.
- మిటమిన్-సీతో కూడిన పండ్లు, ఇతర ఆహార పధార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.
- పాలు, పప్పులు కూరగాయాల విని యోగం పెంచాలి.
- వృద్ధులు ఎక్కువగా విశ్రాంతి తీసుకోవాలి. ఎక్కువ సేపు నిద్రపోతేనే ఆరోగ్యం

చిన్న పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలి

చలికాలంలో పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి. చలిప్ర దేశాల్లో ఎక్కువగా తిరగనివ్వ కూడదు. లేదంటే శ్వాస కోశ సంబంధ సమస్యలు వస్తాయి. జలుబు, తీవ్ర జ్వరం, అస్తమా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదిం చాలి. కుంటుబంలో ఎవరికైనా అస్తమా ఉంటే పిల్లలకు కూడా సక్రమించే ఆవకాశం ఉంటుంది. ఈ సీజ న్‌లో పిల్లలు చాక్లెట్లు, ఐస్ క్రీములు, చల్లని పానీయాలకు పిల్లలను దూరం పెట్టాలి. గతవారం రోజుల నుంచి ఉష్ణోగ్రతల మార్పులు చెందాయి. వాతావరణంలో చలి తీవ్రత ఎక్కువ అయింది. చల్లటి గాలి ముక్కులో వెళ్లకుండా ప్రజలు మాస్కులు, ఉన్ని దుస్తులు ధరిం చాలి. సాధారణ సమయంలో జలుబు, దగ్గు, జ్వరం లాంటి వాటితో ప్రమాదం ఉండదు. చలికాలంలో ఈ సమస్య వస్తే వెంటనే వైద్యులను సంప్రదిం చాలి.

– సింధూ, మండల వైద్యాధికారి, మానవపాడు

ముగిసిన అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు

- విజేతగా నిలిచిన బెంగళూర్ జట్టు
- నగదు బహుమతులు అందజేసిన నిర్వాహకులు

కబడ్డీలో విజేతగా నిలిచిన బెంగళూరు జట్టుకు నగదును అందజేస్తున్న నిర్వాహకులు

మల్దకల్, డిసెంబర్ 26 : మండలంలోని దాసరిపల్లిలో సవారమ్మ అవ్వ అశీస్సులతో గ్రామ కబడ్డీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీల్లో 20 జట్లు పాల్గొనగా బెంగ ళూరుకు చెందిన జట్టు విజేతగా నిలువగా ఓబుల్‌రెడ్డి రూ.40 వేలు నగదు బహుమ తిని అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన ప్రకాశం జిల్లా జట్టుకు శ్రీనివాస్‌రెడ్డి రూ.30 వేల నగదు అందజేశారు. తృతీయ బహుమతి సాధించిన మూలమల్ల జట్టు నిలవగా రాగిమాన్ తిమ్మారెడ్డి రూ.20 వేల నగదును అందజేశారు. అదేవిధంగా నాలుగో స్థానంలో నిలిచిన పీవీఆర్ క్లబ్ జట్టుకు మాజీ ఉపసర్పంచ్ భీముడు రూ.15వేలు, ఐదో స్థానంలో నిలిచిన విజయవాడ జట్టుకు పోలీస్ కృష్ణయ్య రూ.10 వేలు, ఆరో విజేతగా మంత్రాలయం జట్టు నిలవగా గోవిందు రూ.5 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్ర తినిధులు, యూత్ సభ్యులకు కబడ్డీ యూత్ సభ్యులకు నిర్వా హకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

గద్వాలలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

అలం పుల్, డిసెంబర్ 26 : అలంపూర్ పట్టణంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకుడు పెద్దబాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వ హిం చాలి. పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం గాంధీచౌ క్‌లో జెండా ష్కరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు మద్ది లేటి, ఖదీర్,నాగన్న, జీవన్, కమల్, అబ్రహం, గోపాల్, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాటం చేసేది సీపీఐ

గద్వాల టౌన్, డిసెంబర్ 26 : నాటి నుంచి నేటి వరకు పేదల పక్షాన పోరాటం చేసిన ఏకైక పార్టీ సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. పార్టీ శత జయంతి ఉత్సవాలను సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరు పుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్‌బా బులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద సంవత్సరాలలో సీపీఐ ఎన్నో పోరాటాలను చేసిందన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు అవిశ్రాంత పోరాటాం చేసిందని కొని యాడారు. కార్య క్రమంలో టీపీఎఫ్, బీఆర్ఎస్, సీపీఐ, కాంగ్రెస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభాకర్, ఇక్బాల్, పరేశ్‌బాబు, వెంకటేశ్, పరమేష్, తిమ్మప్ప, శేషన్న, బుచ్చన్న పాల్గొన్నారు.

జాతరలో దంపతులపై యువకుల దాడి

గద్వాల అర్బన్, డిసెంబర్ 26 : మద్యం మత్తులో కొంత మంది యువకులు కొత్త బస్టాండ్ సమీపంలోని సుంకులమ్మ మెట్టు దగ్గర హల్‌చల్ చేసిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై కల్యా ణ్‌కుమార్ వివరాల మేరకు.. జిల్లా కేంద్రానికి చెందిన భార్యా భర్తలు చిన్న జాతరలోకి బైక్ మీద వెళ్తున్న క్రమంలో కొంత మంది యువకులు బైక్‌ని ఢీ కొట్టగా.. యువకులను ప్రశ్నిం చాలు. ఈ క్రమంలో ఇరు వర్గ మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. యువకులు వారికి సంబంధించిన మరి కొంత మంది యువకులను ఫోన్ చేసి రప్పించుకొని రోడ్డుపై పెద్ద మొత్తంలో హల్‌చల్ చేశారు. భార్యాభర్తలతో పాటు వారి కుమారిడిపై దాడి చేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై భార్యాభర్తల ఫిర్యాదు 5 మంది యువకులను అదుపులోకి తీసుకొని గురువారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడిం చాలు.

పాఠకుల అభిరుచికి నిలయం

హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో సాహితీ కళావేదిక నేతలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 26 : పుస్తక ప్రియుల అభిరుచికి నిలయం హైదరాబాద్ బుక్ ఫెయిర్ అని జిల్లా సాహి తీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్‌అన్నారు. గు రువారం హైదరాబాద్‌లో జరుగుతున్న 37వ బుక్ ఫెయిర్‌ను సాహితీ కళావేదిక నాయకులు సందర్శించారు. 300కు పైగా ఉన్న బుక్ స్టాల్స్‌లో వైవిధ్య భరిత కొన్ని లక్షల పుస్తకాలు ప్రదర్శనకు పెట్టడం అభినందనీయమని కొని యాడారు. కార్య క్రమంలో కళా వేదిక ప్రతినిధులు సూర్యచంద్రశేఖర్, శ్రీనివాస్, బైరోజు చంద్రశేఖర్, ప్రవీణ్, శ్యాంసుందర్, భర ధ్వాజ్ ఉన్నారు.

రెండు బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 26 : అలంపూర్ చౌరస్తా జోగు ళాంబ హాల్ట్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయా లైన సంఘటన చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం బైరా పురం గ్రామానికి చెందిన మొల్ల ఖాజా గ్రామం నుంచి అలం పుల్ చౌరస్తాకు బైక్‌పై వెళ్తుండగా సాల్మన్ అనే వ్యక్తి అలం పుల్ చౌరస్తా నుంచి క్యాతురు గ్రామానికి ద్వి చక్రవా హనంపై వస్తుండగా జోగు ళాంబ హాల్ట్ సమీపంలో రెండు బైకులు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం 108లో కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించిన్నట్లు స్థానికులు తెలిపారు.

ఉద్దంసింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఉద్దంసింగ్‌కు ఘన నివాళి

వనపర్తి టౌన్, డిసెంబర్ 26 : భారత స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగం చేసిన ఉద్దం సింగ్ 135 వర్ధంతి వేడుకలను గురువారం మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చాలు. పాలిటెక్నిక్ కళా శాల మైదానంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ 1919 మార్చి 13న పంజా బ్‌లోని అమృత్‌సర్‌లో జరిగిన జలియ న్‌వాలా బాగ్ రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచిరి, డాక్టర్ నాయకంటి నరసిం హాళ్ళ, చిలుక రవి, మండ్ల దేవన్ననాయుడు, బాలేమియా ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

పెబ్బేరు, డిసెంబర్ 26 : పెబ్బేరు మండలం తోమాలపల్లెలో అనారోగ్యంతో మర ణించిన ప్రవీణ్ అనే యువకుడి కుటుం బానికి బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆర్థిక సాయం చేశారు. మాజీ సర్పంచ్ అరుణ, మాజీ ఎంపీటీసీ లావణ్య, నాయకులు వీరస్వామి, రాములు, భరత్‌రెడ్డి తదితరులు రూ. 5 వేల నగదును అంద జేశారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ యువనేత కిశోర్

అలం పుల్ చౌరస్తా, డిసెంబర్ 26 : క్రీడాకారులు గెలు పోటములను సమానంగా తీసుకున్నప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కిశోర్ అన్నా రు. క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం ఉండవల్లి మండలం తక్కశిలలో ఎంబీసీ యూత్, గ్రామస్తుల సహకారంతో ఓపెన్ కబడ్డీ పోటీలు నిర్వహిం చాలు. పోటీలను కిశోర్ ప్రారం భిం చాలు. కార్యక్రమంలో జోగు ళాంబ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రవి ప్రకాశగౌడ్, ఎస్సై సతీశ్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సురవరం లోకేశ్వర్ డ్డి, మాజీ ఎంపీపీ సర్సింహులు, రమణ, రవి, బాబన్న, వెంకట్ రాములు, విజయ్, మన్యం, చాంద్‌బాషా, శంకర్, మధు, ఆనంద్ పాల్గొన్నారు.

మదనాపురం విద్యార్థుల ప్రతిభ

మదనాపురం, డిసెంబర్ 26 : వనపర్తి జిల్లా స్థాయి సీఎం కప్ అండర్-18 వాలీబాల్ పోటీల్లో మదనాపురం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. గురువారం మండలకేంద్రంలో వాలీబాల్ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులను బీఆర్ఎస్ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, వెంకటేశ్‌యాదవ్, అశో క్‌యాదవ్, కరు ణాకర్ యాదవ్, రంగన్న, సర్సిం హాగౌడ్‌ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ఉపా ధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్లు ఊడ్చిన ఎస్ఎస్ప ఉద్యోగులు

గద్వాలలో రోడ్లు ఊడ్చి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

గద్వాల టౌన్, డిసెంబర్ 26 : జిల్లా కేంద్రంలోని స్మృతి వనం ఎదుట ఎస్ఎస్ప ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 17వ రోజుకు చేరుకున్నది. సమ్మెలో భాగంగా ఉద్యోగులు రోడ్లు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. వీరి సమ్మెకు రిటైర్డు ఎంఈవో స్వామితోపాటు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యా యులు సంఘీభావం ప్రకటించారు. కార్య క్రమంలో సీఆర్ టీలు, పీజీసీఆర్టీలు, జేఏసి నాయకులు ఉసేనప్ప, గోపాల్, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అలం పుల్ చౌరాస్తా, డిసెంబర్ 26 : ఉండ వెల్లి మండలంలోని అలంపూర్ చౌరస్తా సమీపంలో జాతీయ రహదారిపై బొలెరో బోల్తా పడి ఇద్దరు వ్యక్తులకు గాయా లైన ఘటన చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం భూత్పూర్ నుంచి కర్నూల్ వైపునకు కోళ్ల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం అదు పుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ రంగస్వామి, క్లీనర్ మన్యంకు గాయా లైనట్లు స్థానికులు తెలిపారు.

అక్రమంగా కలప రవాణా

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 26 : సరిహద్దులో అక్రమంగా కలప రవాణా జోరుగా సాగుతున్నది. ప్రతి నిత్యం ఆటోలు, ట్రాక్టర్లలో అనుమతులు లేకుండా కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. అలం పుల్ నియోజకవర్గంలో అలంపూర్ చౌరస్తా, శాంతినగర్, అయిజ, కర్నూ లోలో కట్టెల కోత మిషన్లకు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం నుంచి నిత్యం అక్రమంగా కలపను రవాణ చేస్తున్నారు. చీకటి పడితే చాలు ట్రాక్టర్ల ద్వారా యాప, తుమ్మ కలపను అలంపూర్ చౌరస్తాలో ఉన్న కట్టె కోత మిషన్‌లకు అక్రమంగా తరలిస్తున్నారు. పట్టపగలే ఆటోల్లో అక్రమంగా కలపను వేసుకొని జాతీయ రహదారిపై వెళ్లకుండా గ్రామాల గుండా అలం పుల్ చౌరస్తాకు కట్టెల కోత మిషన్లకు తరలిస్తున్నారు. అయినా అధికారులు ఏమీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మానవపాడు స్టేజీ నుంచి అలం పుల్ చౌరస్తాకు అక్రమంగా ఆటోలో కలప వెళ్తుండగా 'నమస్తే తెలంగాణ' కంటపడడంతో తన కెమెరాలో బంధించింది.

ఆటోలో అక్రమంగా కలప తీసుకెళ్తున్న దృశ్యం